# ఆర్థిక వ్యవస్థ - అభివృద్ధి

## భూసంస్కరణలు చట్టాలు – మొదటి దశ (1948–73)

★ **ఆంధ్రప్రదేశ్ భూ గరిష్ఠ పరిమితి చట్టం - 1973 ప్రకారం భూమి వినియోగం, పంట పండే తీరు, సాగునీటి వసతి అంశాలను ప్రాతిపదికగా తీసుకుని 'ప్రామాణిక కమతా'న్ని నిర్ణయిస్తారు.**

★ **భూ గరిష్ఠ పరిమితి చట్టం - 1973లో పేర్కొన్న ప్రామాణిక కమత ప్రాతిపదిక అంశాల ఆధారంగా మాగాణి భూములను ఆరు తరగతులుగా, మెట్ట భూములను అయిదు తరగతులుగా వర్గీకరించారు.**

**1.** హైదరాబాద్ వ్యవసాయ సంస్కరణల కమిటీ సూచనల ప్రకారం హైదరాబాద్ రాష్ట్రంలో జాగీర్దార్ల రద్దు చట్టాన్ని ఏ సంవత్సరంలో చేశారు?

1) 1949 ఆగస్టు 15  2) 1949 ఆగస్టు 16  3) 1949 ఆగస్టు 17  4) 1949 ఆగస్టు 18

**2.** కింది వాటిని జతపరచండి.

I) 1949  A) హైదరాబాద్ (తెలంగాణ) కౌలు, వ్యవసాయ భూముల చట్టం

II) 1950  B) ఆంధ్రప్రదేశ్ (తెలంగాణ ప్రాంతం) ఇనాముల రద్దు చట్టం

III) 1955  C) ఆంధ్రప్రదేశ్ భూసంస్కరణల (భూ కమతాల పరిమితి) చట్టం

IV) 1973  D) హైదరాబాద్ జాగీర్దార్ల రద్దు, క్రమబద్ధీకరణ చట్టం

1) I-C, II-D, III-A, IV-B  2) I-D, II-C, III-A, IV-B

3) I-A, II-B, III-D, IV-C  4) I-D, II-A, III-B, IV-C

**3.** హైదరాబాద్ సంస్థానంపై పోలీస్ చర్య తర్వాత మేజర్ జనరల్ చౌదరి ఏ కమిటీని ఏర్పాటు చేశారు?

1) కుమరప్ప కమిటీ

2) హైదరాబాద్ వ్యవసాయ సంస్కరణల కమిటీ

3) రాజ్ కమిటీ

4) పైవేవీ కావు

**4.** కిందివాటిలో కుమరప్ప కమిటీ సిఫారసులకు అనుగుణంగా అమల్లోకి వచ్చిన సంస్కరణలు ఏవి?

1) మధ్యవర్తుల తొలగింపు  2) కౌలుదారుల పరిరక్షణ

3) భూకమతాల గరిష్ఠ పరిమితి విధింపు  4) పైవన్నీ

**5.** 1949 జాగీర్దార్ల రద్దు చట్టం ప్రకారం 7866 గ్రామాల్లో ఎంతమంది జాగీర్దార్లను తొలగించారు?

1) 1975  2) 1075  3) 975  4) 9750

**6.** ఆంధ్ర ప్రాంతంలో జమీందారీ రద్దు చట్టం ఏ సంవత్సరంలో అమల్లోకి వచ్చింది?

1) 1948  2) 1949  3) 1950  4) 1953

**7.** హైదరాబాద్ ఇనాంల రద్దు చట్టాన్ని ఏ సంవత్సరంలో చేశారు?

1) 1955  2) 1956  3) 1957  4) 1958

**8.** ఆంధ్రప్రదేశ్ ఏర్పడిన తర్వాత అన్ని రకాల ఇనాం భూములను రద్దు చేస్తూ చేసిన చట్టం ఏ సంవత్సరం నుంచి అమల్లోకి వచ్చింది?

1) 1965  2) 1966  3) 1967  4) 1968

**9.** 1938 లో ఆంధ్ర ప్రాంతంలోని మధ్యవర్తుల తొలగింపు (జమీందారీ రద్దు) కోసం నివేదిక సమర్పించిన కమిటీ ఏది?

1) ప్రకాశం కమిటీ  2) కళా వెంకటరావు కమిటీ

3) ఎన్.జి. రంగా కమిటీ  4) కుమరప్ప కమిటీ

**10.** కిందివాటిలో సరికానిది ఏది? (ఇనాంల రద్దు చట్టం ప్రకారం)

1) ఇనాందార్లు తమ అవసరాలకు ఉంచుకోవాల్సిన కనిష్ఠ భూమిని నిర్ధారించారు.

2) ఇనాందారు కుటుంబ కమతంగా నిర్ధారించిన భూమికి 4 1/2 రెట్ల భూమిని ఉంచుకోవచ్చు.

3) కౌలుదారుల కుటుంబ కమతాన్ని నిర్ణయించి, దానికి 4 1/2 రెట్ల భూమిని కౌలు చేసుకోవచ్చు.

4) ఇనాందారు, కౌలుదార్ల దగ్గర ఉండే భూమికి పరిమితిని విధించలేదు.

**11.** 'తాము నిమ్న జాతికి చెందిన పేదవారం అని, తమ ఇనాం భూములు స్వాధీనం చేసుకోరాదని' కోరిన ఇనాందార్లు ఎవరు?

1) బిధుమత 2) నీరడి 3) బలవతా 4) పైవన్నీ

**12.** వక్ఫ్ (Wakf) భూములు అంటే ఏమిటి?

1) ముస్లింలకు కేటాయించిన భూములు

2) పేదవారికి కేటాయించిన భూములు

3) ఇస్లాం మతోద్ధరణకు నిజాం కేటాయించిన భూములు

4) నిజాం సొంత ఖర్చులకు కేటాయించిన భూములు

**13.** హైదరాబాద్ కౌలు, వ్యవసాయ భూముల చట్టం - 1950 ప్రకారం కిందివాటిలో సరికానిది ఏది?

1) వివిధ ఛారిటబుల్, మత సంబంధమైన ఇనాం భూములకు ఇది వర్తిస్తుంది.

2) వరుసగా ఆరు సంవత్సరాలపాటు కౌలు చేసిన వారికి భూమిపై వంశపారపర్యం హక్కులు వస్తాయి.

3) కౌలుదారులు కౌలు చెల్లిస్తున్నంత కాలం వారిని తొలగించడానికి వీల్లేదు.

4) కౌలుదారు భూమిని విభజించినా, ఇతరులకు కౌలుకు ఇచ్చినా కౌలు ఒప్పందం రద్దవుతుంది.

**14.** కిందివాటిలో తెలంగాణలో ఉన్న కౌలు విధానాలు ఏవి?

1) బెతాయ్ 2) గల్లా మక్తా 3) సర్ఫేఖాస్ 4) పైవన్నీ

**15.** కౌలును నగదుగా చెల్లించడమనేది కిందివాటిలో ఏది?

1) బెతాయ్ 2) గల్లా మక్తా 3) సర్ఫేఖాస్ 4) పైవేవీ కాదు

**16.** కౌలు సంస్కరణల్లో ఉన్న ప్రధాన అంశాలు ఏవి?

1) కౌలు భద్రత

2) కౌలు పరిమాణం

3) కౌలుదారుడికి యాజమాన్యపు హక్కు

4) పైవన్నీ

**17.** కౌలు చట్టం ప్రకారం 'రక్షిత కౌలుదారులు' అంటే ఎవరు?

1) 1933 నుంచి 1943 మధ్యకాలంలో వరుసగా ఆరు సంవత్సరాలకు తక్కువ కాకుండా భూములను కౌలు చేస్తున్నవారు.

2) 1948 నుంచి ఆరు సంవత్సరాలపాటు కౌలుదారులుగా ఉన్నవారు.

3) మత సంబంధమైన ఇనాం భూములను సాగు చేస్తున్నవారు.

4) 1, 2

**18.** కౌలు చట్టం ప్రకారం తెలంగాణలో కౌలు భద్రత ఎన్ని సంవత్సరాలుగా నిర్ణయించారు?

1) 5 సంవత్సరాలు 2) 6 సంవత్సరాలు 3) 10 సంవత్సరాలు 4) 12 సంవత్సరాలు

**19.** కౌలు చట్టం ప్రకారం మాగాణి, మెట్ట భూములకు కౌలు పరిమాణాన్ని ఎంతెంతగా నిర్ణయించారు?

1) భూమి రెవెన్యూ ఆధారంగా మెట్ట భూములకు 1 నుంచి 2 రెట్లు, మాగాణి భూములకు 4 నుంచి 5 రెట్లు.

2) భూమి రెవెన్యూ ఆధారంగా మెట్ట భూములకు 4 నుంచి 5 రెట్లు, మాగాణి భూములకు 3 నుంచి 4 రెట్లు.

3) భూమి రెవెన్యూ ఆధారంగా మెట్ట భూములకు 5 నుంచి 6 రెట్లు, మాగాణి భూములకు 2 నుంచి 3 రెట్లు.

4) భూమి రెవెన్యూ ఆధారంగా మెట్ట భూములకు 3 నుంచి 4 రెట్లు, మాగాణి భూములకు 4 నుంచి 5 రెట్లు.

**20.** హైదరాబాద్ కౌలు చట్టంలో కౌలుదార్లను తొలగించి, భూస్వామి భూమిని స్వాధీనం చేసుకునే అవకాశం ఉంది. దీంతో ప్రభుత్వం కౌలుదార్ల రక్షణ కోసం ఏ సంవత్సరంలో ఆర్డినెన్స్‌ను జారీ చేసింది?

1) 1951 2) 1952 3) 1953 4) 1954

**21.** హైదరాబాద్ తొలగింపుల నిలుపుదల (ప్రివెన్షన్ ఆఫ్ ఎవిక్షన్) ఆర్డినెన్స్ ప్రకారం నిర్ణయించిన కౌలు పరిమాణం ఎంత?

1) మాగాణి భూముల్లోని ఉత్పత్తిలో 1/3 వ వంతు, మెట్ట భూముల్లోని ఉత్పత్తిలో 1/4 వ వంతు.

2) మాగాణి భూముల్లోని ఉత్పత్తిలో 1/2 వ వంతు, మెట్ట భూముల్లోని ఉత్పత్తిలో 1/3 వ వంతు.

3) మాగాణి భూముల్లోని ఉత్పత్తిలో 1/4 వ వంతు, మెట్ట భూముల్లోని ఉత్పత్తిలో 1/3 వ వంతు.

4) మాగాణి భూముల్లోని ఉత్పత్తిలో 2/3 వ వంతు, మెట్ట భూముల్లోని ఉత్పత్తిలో 2/4 వ వంతు.

**22.** హైదరాబాద్ కౌలు, వ్యవసాయ భూముల సవరణ బిల్లు - 1953 ప్రకారం, రక్షిత కౌలుదారుల నుంచి భూస్వాములు సొంత వ్యవసాయం కోసం తీసుకునే భూ పరిమాణం ఎంత?

1) కౌలుదారులకు భూమి ఉన్నా, లేకపోయినా భూస్వామి ఒక కుటుంబ కమతం తీసుకోవచ్చు.

2) భూస్వామి కౌలుదారుడికి కుటుంబ కమతాన్ని వదిలి, దానికి 3 రెట్ల భూమిని తీసుకోవచ్చు.

3) కౌలుదారుడికి ఒక బేసిక్ కమతాన్ని వదిలి, కుటుంబ కమతానికి 2 రెట్ల భూమిని తీసుకోవచ్చు.

4) పైవన్నీ

**23.** 1955 లో హైదరాబాద్ కౌలు, వ్యవసాయ భూముల సవరణ బిల్లును తెలంగాణలోని ఏయే జిల్లాల్లో అమలు చేశారు?

1) ఆదిలాబాద్, కరీంనగర్ 2) ఖమ్మం, కరీంనగర్ 3) వరంగల్, ఖమ్మం 4) వరంగల్, నిజామాబాద్

**24.** కౌలు సంస్కరణ చట్టం ద్వారా (1950) ఎన్ని లక్షల మంది కౌలుదారులకు రక్షిత కౌలుదారీ సర్టిఫికేట్‌ను అందించారు?

1) 5 2) 6 3) 7 4) 8

**25.** ఆంధ్ర ప్రాంతంలో మద్రాస్ ప్రభుత్వం ఆంధ్ర ప్రాంత కౌలు రైతు రక్షణ చట్టాన్ని ఏ సంవత్సరంలో చేసింది?

1) 1947 2) 1948 3) 1949 4) 1950

**26.** ఆంధ్ర రాష్ట్రం ఏర్పడిన తర్వాత కౌలు సంస్కరణల కోసం ఏర్పాటు చేసిన కమిటీ ఏది?

1) ఎ.ఎం. ఖుస్రో కమిటీ 2) కళా వెంకటరావు కమిటీ

3) ఎన్.జి. రంగా కమిటీ 4) లక్కరాజు సుబ్బారావు కమిటీ

**27.** ఆంధ్రప్రదేశ్ కౌలు చట్టం 1956 ప్రకారం కౌలు పరిమాణాన్ని ఎంతగా నిర్ణయించారు?

1) స్థూల ఉత్పత్తిలో 26 $^1/_3$% నుంచి 30% వరకు

2) స్థూల ఉత్పత్తిలో 27 $^1/_3$% నుంచి 40% వరకు

3) స్థూల ఉత్పత్తిలో 28 $^1/_3$% నుంచి 50% వరకు

4) స్థూల ఉత్పత్తిలో 29 $^1/_3$% నుంచి 60% వరకు

**28.** తెలంగాణ ప్రాంతంలోని రైత్వారీ, జాగీర్దారీ ప్రాంతాల్లో వేల కొద్దీ రక్షిత కౌలుదారులను వెళ్లగొట్టారని ఎవరి పరిశోధనలో తేలింది?

1) వి. కుమరయ్య 2) ఖుస్రో

3) వి. గోపాలకృష్ణయ్య 4) ఎల్. సుబ్బారావు

**29.** హైదరాబాద్ వ్యవసాయ సంస్కరణల కమిటీ భూ కమతాలపై గరిష్ఠ పరిమితికి చేసిన సూచనలు ఏవి?

1) నెలకు రూ. 150 ఆదాయం ఇచ్చే భూములను ఆర్థిక కమతంగా గుర్తించాలి.

2) 2 ఎకరాల మాగాణి లేదా 15 ఎకరాల మెట్ట భూమిని కుటుంబ కమతంగా గుర్తించాలి.

3) గరిష్ఠ పరిమాణం ఆర్థిక కమతానికి 5 రెట్లు ఉండాలి.

4) పైవన్నీ

**30.** హైదరాబాద్ రాష్ట్రంలో కౌలు వ్యవసాయ ఖర్చులు పోను ఎంత నికర ఆదాయాన్ని కుటుంబ కమతంగా గుర్తించారు?

1) రూ. 600 2) రూ. 700 3) రూ. 800 4) రూ. 900

31. ఆంధ్రప్రదేశ్ ఏర్పడిన తర్వాత 1958 లో ప్రవేశపెట్టిన బిల్లు ద్వారా నిర్ణయించిన భూముల నికర ఆదాయ గరిష్ఠ పరిమితి ఎంత?
1) రూ. 3,600 2) రూ. 3,700 3) రూ. 3,800 4) రూ. 3,900

32. ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కమతాల గరిష్ఠ పరిమితి చట్టాన్ని మొదటిసారిగా ఏ సంవత్సరంలో ప్రవేశపెట్టారు?
1) 1958 2) 1959 3) 1960 4) 1961

33. ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కమతాల గరిష్ఠ పరిమితి చట్టం (1961) కింది ఏయే అంశాలను సూచించింది?
1) 70% వ్యవసాయ భూమి భూస్వాముల చేతుల్లో ఉన్నట్లు గుర్తించారు.
2) భూముల కనిష్ఠ, గరిష్ఠ పరిమితి 27 నుంచి 324 ఎకరాలుగా నిర్ణయించారు.
3) 30 లక్షల ఎకరాల మిగులు భూమిని గుర్తించారు.
4) పైవన్నీ

34. 1961 భూ గరిష్ఠ పరిమితి చట్టం ప్రకారం తెలంగాణ ప్రాంతంలో గుర్తించిన మిగులు భూమి ఎంత?
1) 21000 ఎకరాలు 2) 22000 ఎకరాలు 3) 23000 ఎకరాలు 4) 24000 ఎకరాలు

35. 1961 భూ గరిష్ఠ పరిమితి చట్టం ప్రకారం కుటుంబ యూనిట్ సభ్యుల సంఖ్య ఎంతగా నిర్ణయించారు?
1) కుటుంబంలో నలుగురు సభ్యులు 2) కుటుంబంలో అయిదుగురు సభ్యులు
3) కుటుంబంలో ఆరుగురు సభ్యులు 4) పైవేవీ కావు

36. ఆంధ్రప్రదేశ్ భూ సంస్కరణల (భూకమతాల పరిమితి) చట్టం - 1973 కు ఏ రాజ్యాంగ సవరణ ద్వారా రక్షణ కల్పించారు?
1) 31 వ రాజ్యాంగ సవరణ 2) 32 వ రాజ్యాంగ సవరణ
3) 33 వ రాజ్యాంగ సవరణ 4) 34 వ రాజ్యాంగ సవరణ

37. భూ పరిమితి చట్టం - 1973 ప్రకారం కుటుంబ సభ్యుల గరిష్ఠ పరిమితి యూనిట్ ఎంత?
1) నలుగురు సభ్యులు 2) అయిదుగురు సభ్యులు 3) ఆరుగురు సభ్యులు 4) పైవేవీ కావు

## జవాబులు

1-1 2-4 3-2 4-4 5-3 6-3 7-1 8-3 9-1 10-4 11-4 12-3 13-1 14-4 15-3 16-4 17-4 18-2 19-2 20-2 21-1 22-4 23-3 24-2 25-3 26-4 27-3 28-2 29-4 30-3 31-1 32-4 33-4 34-3 35-2 36-4 37-2

**- దాడి నరేన్**

www.eenadupratibha.net